Andhra Jyothi

'Four Squre' launch GPI Executive Ms. Nita Kapoor & Mr.Bhisham wadera

Edition: Chennai Date: 28-05-2009 Page no: 8 Clip size: H: 7 cm / W: 13 cm

# చెన్నైలో గాడ్‌ఫ్రే ఫిలిప్స్

చెన్నయ్, మే 27 (ఆన్‌లైన్): సిగరెట్ల తయారీలో ప్రసిద్ధి చెందిన గాడ్‌ఫ్రే ఫిలిప్స్ సంస్థ తన కార్యకలాపాలను చెన్నయ్‌లో ప్రారంభించనుంది. ఈ మేరకు సంస్థ మార్కెటింగ్ అండ్ కార్పొరేట్ ఎఫైర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నీతా కపూర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ భీష్మ వధేరా బుధవారం చెన్నయ్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరాలు తెలిపారు. నీతా కపూర్ మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో తమ సంస్థ విక్రయాలు గణనీయంగా జరుగుతున్నాయన్నారు. దక్షిణాదిలో కూడా వ్యాపారాన్ని విస్తరించాలని నిర్ణయించామన్నారు. ముఖ్యంగా తమ సంస్థ ఉత్పత్తులు తమిళుల అభిరుచులకు తగ్గట్టుగా వుంటాయని భావిస్తున్నామన్నారు. అనంతరం వధేరా మాట్లాడుతూ భారతదేశంలో సిగరెట్ల వ్యాపారంలో ఒక్క తమిళనాడులోనే 10 శాతం జరుగుతోందన్నారు. తమ కంపెనీ ఫోర్‌స్క్వేర్ రిచ్‌గోల్డ్ సిగరెట్‌ను రాష్ట్ర మార్కెట్లోకి విడుదల చేస్తోందన్నారు. ఇలాంటి సిగరెట్‌లు తమిళనాడు మార్కెట్లోకి రావడం ఇదే ప్రథమమన్నారు.




విలేఖరులతో మాట్లాడుతున్న నీతా కపూర్, భీష్మ వధేరా

Copyright IMM 2005